ప్రజల దాహార్తి తీర్చుతున్న చలివేంద్రాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రికి వచ్చే రోగుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ బుచ్చిరాజు అన్నారు. మండల కేంద్రమైన అచ్యుతాపురం ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంగా మాడుగులకే పరిమితమైన బూడి

ఎంపీగా గెలిస్తే ప్రయోజనం ఏమిటి..?
జిల్లా స్థితిగతులపై చర్చించేందుకు నేను సిద్ధం..
మీరు, మీ ఎమ్మెల్యే అభ్యర్థులు సిద్ధమేనా..
బూడి ముత్యాల నాయుడుకి సీఎం రమేష్ సవాల్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాలలో స్థితిగతులపై తనకు అవగాహన లేదని వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని సీఎం రమేష్ తెలిపారు. జిల్లా స్థితిగతులపై చర్చించేందుకు మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని, బూడి ముత్యాల నాయుడు, జిల్లా నుంచి పోటీ చేసే ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులతో బహిరంగ చర్చకు రావాలని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సవాల్ విసిరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఎన్ని మండలాలు, గ్రామాలు, సామాజిక వర్గాలు, కేంద్ర పథకాలు ఇలా ఏ అంశం మీదనైనా పూర్తి సమాచారంతో తాను సిద్ధంగా ఉంటానని బూడి ఆయన బృందం దీనికి సిద్ధమా అని ప్రశ్నించారు. మొన్న అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్థానిక శాసనసభ వైసిపి అభ్యర్థితో సైతం మాట్లాడించి... ఉప ముఖ్యమంత్రి హోదాలో వుండి... ఇదే అనకాపల్లి పార్ల మెంట్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడుతో మాట్లాడించ కపోవడం దేనికి సంకేతం అని రమేష్ సూటిగా ప్రశ్నించారు. బూడి సమర్థత పైన ముఖ్యమంత్రికి నమ్మకం లేదా..లేక ఇంకా మరేదైనా కారణమా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో వుండి తన మాడుగుల నియోజకవర్గాన్నే అభివృద్ధి చేయలేని వ్యక్తి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేస్తారని రమేష్ సూటిగా ప్రశ్నించారు. తనకు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంపై పూర్తి అవగాహన వుందని తనకు ఇక్కడి ప్రజల సమస్యలు తెలుసునని సిఎం రమేష్ తెలిపారు. తాను విజయం సాధించిన పిమ్మట అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ప్రజల కళ్ళలో ఆనందమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బుధవారం తాను నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖామాత్యులు, సీనియర్ బిజెపి నాయకులు రాజ్ నాథ్ సింగ్ హాజరవుతున్నారని తెలిపారు. అనకాపల్లి ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విరక్తి చెందారని, ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనకాపల్లి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమా వేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, టీడీపీ జిల్లా అధ్య క్షులు తాతయ్యబాబు, పరుసూరి భాస్కరరావు, సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ప్రచార వాహనాలపై
అధికారుల కాకి లెక్కలు

- అధికారుల తీరుపై పలు అనుమానాలు



విశాలాంధ్ర - చోడవరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష కూటమి నేతల ప్రచార వాహనాలపై మంగళవారం మీడియా అడిగిన ప్రశ్నలకు, చోడవరం ఎన్నికల అధికారులు కాకి లెక్కలు ఇస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎం.పి., ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాలకు వినియోగించే వాహనాలపై అధికారుల్లో స్పష్టత కొరవడిందనే విషయం తేటతెల్లమవుతోంది. అనుమతుల్లేని ప్రచార వాహనాలు, డి.జె. సౌండ్ సిస్టమ్‌తో చోడవరం, చుట్టుపక్కల గ్రామాల్లో హోరెత్తిస్తూ సాధారణ ప్రజా జీవనానికి ఆటంకం కలిగించే రీతిలో శబ్ద, వాయు కాలుష్యంతో, ఒకే అనుమతితో గ్రామాల్లో ప్రచారం కోసం రాజకీయ పార్టీలు ఇష్టానుసారం పలు వాహనాలు వినియోగిస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నామినేషన్లకు ముందుగానే లెక్కల్లో చూపని సొమ్మును ఎడాపెడా ఖర్చులు చేస్తూ, ఉత్తుత్తి హామీలతో ఓటర్లను, అధికారులను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అడపా దడపా ఫ్లాగ్ మార్చ్, శిక్షణా సమావేశాలకే పరిమితమవుతున్న అధికారుల తీరు పలు అనుమానా లకు తావిస్తోంది. ప్రభుత్వ అధికారులు రా(చ)జకీయ నేతలతో కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వచ్ఛతగా జరిగేట్లు చూడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వేసవిలో తరగతులు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: వేసవి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏ విధమైన తరగతులను నిర్వహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ 1, 2 కే.సత్యనారాయణ, డివిడి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం గొల్లలపాలెం కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో కేజీబీవీ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని ఎంఈవోలు ఇద్దరూ అభినందించారు. వేసవి సెలవుల్లో విద్యాశాఖ తయారు చేసిన ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు అమలు చేయాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులచే వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతి నిత్యము కృత్యములు నిర్వహించాలన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులచే సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆసక్తి ఉన్న ఆటలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో దగ్గర్లో ఉన్న గ్రంథాలయాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

కుంచవానిపాలెంలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర - మునగపాక: మల్లవరం పంచాయతీ కుంచవానిపాలెం గ్రామంలో వైసీపీ నుండి జనసేన పార్టీలోకి పలువురు చేరారు. మండల వైసిపి నాయకులు ఇందల ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఎలమంచిలి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్, కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవీ సత్యనారాయణ, కాళ్ల చంద్రమోహన్, ఆడారి శ్రీకాంత్, దశావతారం, జనసైనికులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే పథకాల అమలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు జరగాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే సాధ్యమవుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మండలంలోని రాజవరం, శివారు గజపతినగరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వైసీపీకి ఓట్లు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, కోడా కోటేశ్వరరావు, యజ్జల సత్యనారాయణ, గోసల రమణ, గోసల అమ్మాజీ, కాదా రామకృష్ణ, దేవవరపు వెంకటేశ్వరరావు, పల్లెల వెంకట్, పిరమళ్ళ సత్యనారాయణ, చేపల దేవుడు తదితరులు పాల్గొన్నారు.

గొన్నాలో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ పరిధి 85వ వార్డు గొన్నవానిపాలెం గొన్న కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ గొన్న హేమచంద్‌నాయుడు మాట్లాడుతూ ప్రముఖ నాటక రచయిత విలియం షేక్స్పియర్ స్మృత్యర్థం ఏప్రిల్ 23న అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినంగా వ్యవహరిస్తారన్నారు. వివిధ దేశాలు, సంస్కృతులకు చెందిన వ్యక్తులు వారి మొదటి భాష కాకపోయినా, ఆంగ్లంలో పరస్పరం సంభాషించు కోగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ సహకారం, ప్రపంచంలోని ఇతర దేశాలతో రాష్ట్రం యొక్క పరస్పర చర్యలకు మార్గనిర్దేశం చేసే విస్తృత లక్ష్యాలు, వ్యూహాలను సూచిస్తూ ఆంగ్ల బాష ఒక ముఖ్యమైన సాధనంగా పనిచేస్తుందని తెలిపారు. ముందుగా కళాశాలలో కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఎస్ మూర్తి విభాగ అధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

592 మార్కులు సాధించిన స్వాతికి సన్మానం



విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో 592/600 మార్కులు సాధించిన కోటిపల్లి స్వాతిని వైసీపీ నాయకులు జగతా శ్రీను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగతా శ్రీను మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలకు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారని తెలిపారు. మంచి వాతావరణంలో చదువుకున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి, దనిశెట్టి తిరుమలేశ్వరరావు, కొసిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీను, ప్రసాద్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగరావు నామినేషన్

విశాలాంధ్ర - ఎలమంచిలి: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకాల అనంతరామ నర్సింగరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కనకమహా లక్ష్మి అమ్మవారి ఆలయం నుండి కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి అభ్యర్థి అనంతరామ నర్సింగరావు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే ఎన్నికల అధికారి లోపలకు అనుమతించారు. పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎలమంచిలి చేరుకొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డుపై పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - చీడికాడ: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని అడవిఅగ్రహారం, వింటిటిపాలెం, తునివలస, దండిసురవరం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 4 లైన్ రోడ్ నిర్మిస్తామన్నారు. సైకిల్‌పై

తమను, కమలం గుర్తుపై ఓటు వేసి సియం రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ సోదరుడు సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పోతల రమణమ్మ, పేరపు కొండబాబు, పోతల చిన్నంనాయుడు, కొట్టాడు చిన్నంనాయుడు, బొబ్బది తాతారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జగతా నామినేషన్

విశాలాంధ్ర - చోడవరం: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున చోడవరం అసెంబ్లీ స్థానానికి పాయకరావుపేటకు చెందిన జగత శ్రీనివాసరావు మంగళవారం తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి, ఆర్డీఓ ఏ.జి.చిన్ని కృష్ణకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తమ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ విజయానికి కృషి చేస్తానని స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత గూనూరు వెంకటరావు మీడియాకు తెలిపారు.

కూటమి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని బృందావనం కాలనీలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, చిరుకూరి పేర్రాజు, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, గుల్ల నాగరాజు, రాజాన ఆది, ముంజులూరు దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను, బిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్‌పై నర్సీపట్నం డీఎల్‌పీఓ విచారణ

- విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని అరట్లకోట గ్రామంలో లే అవుట్‌పై నర్సీపట్నం డీఎల్‌పీఓ మూర్తి విచారణ నిర్వహించారు. కొత్తగా వేస్తున్న లేఅవుట్‌కు పాత లేఅవుట్‌లా, గతంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శితో సంతకాలు చేయించారని అరట్లకోటలో లే అవుట్‌పై సర్వత్రా చర్చ అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష రాణి విచారణ నిర్వహించాలని నర్సీపట్నం డీఎల్‌పీఓ మూర్తిని ఆదేశించారు. ఈ మేరకు నిర్వహించిన మూర్తి చర్చ జరుగుతున్న లేఅవుట్‌ను పరిశీలించారు. విచారణలో లేఅవుట్ యజమానిని గాని, 2011లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శిని గాని విచారణ నిర్వహించ లేదు. 2011లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శిని విచారణకు హాజరు కావాలని ఆదేశించినా ఆయన హాజరు కాలేదు. అరట్లకోట పంచాయతీలో 2011 రికార్డులను డీఎల్‌పీఓ పరిశీలించారు. విచారణ పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తానని డీఎల్‌పీఓ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, పంచాయితీ కార్యదర్శులు బిఏబిఎల్ మూర్తి, విజయ్ రాజు పాల్గొన్నారు.

కూటమి విజయానికి కృషి: కొమ్మనమంచి

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లాలో టీ.డీ.పి. ఉమ్మడి కూటమి అనకాపల్లి ఎం.పి అభ్యర్థి సి.ఎం.రమేష్, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్.ఎన్.ఎస్.రాజులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి జిల్లా మాజీ కోఆర్డినేటర్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన యువజన కార్యదర్శి కొమ్మనమంచి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గవరవరం గ్రామ యువకులు వారిని కలిసి సంఘీభావం తెలియజేసారు. ఎం.పీ., ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. టి.డి.పి. కూటమి అధికారం ఏర్పడ్డాక తమ గవరవరం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్టాన రాము నాయుడు, జయవరపు రాజు, దాకమర్రి శివ, లక్కవరపు గణేష్, టేకుమూడి బెన్నయ్య, బసనబోయిన నాగేశ్వరరావు, పెద్దాడ ప్రవీణ్, గుమ్మాల వినయ్, అమ్మతల్లి, ద్వాదాసుల గణేష్, చవల శివ, అంగులూరి అంజి, కసిరెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర - పరవాడ: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సంగీత్‌మంత్ తెలిపారు. జీవీఎంసీ పరిధి 85వ వార్డు గొన్నవానిపాలెం గొన్న కళాశాలలో మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత్ మంత్ మాట్లాడుతూ ప్రథమ దశలో వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అరికట్టవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులు అవగాహన కలిగి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. క్యాన్సర్ కారణాలు, లక్షణాలు, నివారణ, చికిత్స గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల సెక్రెటరీ గొన్న హేమ్‌చంద్‌నాయుడు మాట్లాడుతూ డాక్టర్ సంగీత్ మంత్ అందించిన సూచనలు సలహాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ సంగీత్ మంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఎస్ మూర్తి, విభాగ అధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్కువ నగదు, విలువైన వస్తువులతో ప్రయాణించ వద్దు

గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఎల్.డి.యం. సత్యనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలు వస్తువులతో ప్రయాణాలు చేయవద్దని గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఎల్.డి.యం. సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు, కమిటీ ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి టీమ్ ల వారిచే సీజ్ చేయబడిన ఏ పార్టీకి చెందని ప్రజలు తమ అవసర నిమిత్తం తీసుకు వెళ్తున్న నగదు, వస్తువులు, తగిన ఆధారాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాబడని కేసులు మాత్రమే ఈ కమిటీ విచారణ చేస్తుందన్నారు. కనుక ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వాటినే తీసుకువెళ్లాలని తెలిపారు.

పట్టుబడిన సొమ్ము, వస్తువుల పై తగిన ఆధారాలు చూపించి టీమ్ ల వారిచే స్టేట్ మెంట్ చేయించు కోవాలన్నారు. పిదప జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలని చెప్పారు. ప్రజలందరూ ఈ విషయాన్నిగమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (ఫోన్ నం.92901 29847) తెలిపారు.

ఎన్నికల నియమావళి అతిక్రమణలను తెలియజేయండి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికలలో నియమావళిని సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని ఎం.సి.సి. నోడల్ అధికారి బి.ప్రసాద్ కోరారు. నియమావళి అమలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు జిల్లా అంతటా నిరంతరం నిఘా పెట్టి వీడియోలు తీస్తున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా పోలీసు, ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘాలో సారా, గంజాయి, మత్తు పదార్థాలు పట్టుబడు తున్నాయని తెలిపారు. అయితే ఎక్కడైనా నియమావళి ఉల్లంఘనలు జరుగుతున్నట్లు లేదా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసిన వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నం.08924 226599కు ఫోన్ చేయాలని కోరారు. ఫోన్ కాల్ అందుకున్న వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు రంగంలోకి దిగుతాయన్నారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణ, నిషిద్ధ ప్రాంతాలైన ప్రార్థనా స్థలాలలో, కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించడం, కానుకలు అందజేయడం, విలువైన ఆభరణాలు, ఉపకరణాలు పంచడం, ప్రలోభాలకు, ఆకర్షణలకు గురిచేయడం మొదలైన చర్యలు ఎవరు చేపట్టినా వెంటనే తెలపాలన్నారు. డబ్బు, సారా, గంజాయి మొదలైన మత్తు పదార్థాలు నిల్వ చేయడం లేదా సరఫరా చేయడం నేరమని వాటి ఆచూకీ తెలిసిన తక్షణం ఫోన్ చేయవచ్చున్నారు. అనుమతి లేని బ్యానర్లు, హోర్డింగ్‌లు, కరపత్రాలు, గోడపత్రికలు, ఫ్లెక్సీలు నిషిద్ధమని చెప్పారు. అనుమతి లేని ప్రాంతాలలో ప్రసంగాలు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగేలా పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లలో ప్రచారం చేయడం, ప్రజలను పదే పదే ఒత్తిడి చేయడం, పరోక్షంగా హెచ్చరికలు చేయడం కూడా నిబంధనలను ఉల్లంఘించడమేనని చెప్పారు. కాబట్టి బాధ్యత గల పౌరులందరూ వారి దృష్టికి వచ్చిన, గుర్తించిన అతిక్రమణలు గూర్చి వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నం.08924 226599 కు తెలియజేయాలన్నారు.

చంద్రబాబును కలిసిన రాయపురెడ్డి కృష్ణ

విశాలాంధ్ర - వి.మాడుగుల: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గంలో గల రాజకీయ పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పార్లమెంటు అభ్యర్థిల గెలుపుకి అందరూ కష్టపడి పని చేయాలని చంద్రబాబు సూచించినట్లు రాయపురెడ్డి కృష్ణ తెలిపారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి: 2
బుధవారం 24, ఏప్రిల్, 2024

పదిలో మెరిసిన ప్రేమ సమాజం విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర - చోడవరం: పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన చోడవరం ప్రేమ సమాజం విద్యార్థులను సాకేత్ ఫౌండేషన్, సంస్కార భారతి ఆధ్వర్యం లో మెమొంటో లతో ఘనంగా అభినందించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదివి, ఉత్తీర్ణులైన విద్యార్థులు చిక్కుడు గణేష్ (437), కచ్చల్ల సతీష్(351) తురాయి రవికుమార్ (532).బి.హరీష్ (500)లను సత్కరించారు. విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రోత్సహించిన ప్రేమ సమాజం కార్యదర్శి ప్రసాద రాజు, ప్రవేట్ లు చెప్పిన టీచర్ శివ, సుబ్రమణ్యంకి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్జుల ప్రకాష్, విశ్రాంత ఉపాధ్యాయులు టీ.వీ రమణ, సూర్య నారాయణ, కొండల రావు, మణికంఠ..అర్క్ ప్రసాద్, ప్రేమ సమాజం విద్యార్థులు పాల్గొని పది విజేతలను అభినందించారు.

ఓటర్ల చైతన్యంపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విశాఖ మహిళా డిగ్రీ కాలేజీలో నిర్వహించిన ఓటర్ల అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవస్థీకృత ఓటర్ల విద్య, ఓటర్ల భాగస్వామ్యం కార్యక్రమం-స్వీప్‌పై వయోజన ఓటర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సిబిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ రాజీంద్ర్ చౌదరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌదరీ మాట్లాడుతూ ప్రపపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగం పంచుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వీప్ ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల, ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి ముఖ్యంగా యువత ముందుకు రావాలని, ప్రజాస్వామ్యంలో అందరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని కోరారు. స్వీప్ జిల్లా నోడల్ అధికారి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఓటర్లకు అవగాహన కల్పించడానికి వివిధ బృందాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు హక్కుకు తగిన వయస్సు వచ్చిన ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఓటర్లుగా నమోదవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిబీసీ సహాయ సంచాలకుడు షఫి మహామ్మద్ మాట్లాడుతూ దేశంలో ఓటింగ్ శాతం పెరగడానికి యువత కృషి చేసి, పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపప్రధానోపాధ్యాయురాలు వై లక్ష్మి, స్వీప్ టీం అధికారులు పుష్పరాజం, పోలీనాయుడు, విశాఖ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బాలకృష్ణ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల సేవలో శ్రీ విష్ణు హాస్పిటల్

విశాలంధ్ర - అచ్యుతాపురం: శ్రీ చోడమాంబిక అమ్మవారి పండగ సందర్భంగా స్థానిక శ్రీ విష్ణు హాస్పటల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భక్తులకు డాక్టర్ అడిగార్ల సుధీర్, డాక్టర్ సందీప్, డాక్టర్ సత్య ఆధ్వర్యంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి తగిన సూచనలు, సలహాలు అందించారు. గత 5 సంత్సరాలుగా చోడమాం బిక అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏటా భక్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామన్న పాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడుబాబు, కర్రీ రమణ, రెడ్డి గణేష్, కూండ్రపు నాయుడు, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పుష్పాంజలి సేవ

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 24న మాడుగుల శ్రీ పార్థసారథి స్వామి వారి దేవస్థానం కొండపై పుష్పాంజలి సేవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహ ణాధికరి మంగళవారం తెలిపారు. దేవస్థానం కొండపై బుధవారం రాత్రి 7 గంటలకు ఈ సేవ కార్యక్రమం జరుగుతుందన్నారరు. కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ పుష్పాంజలి సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

96వ వార్డులో విస్తృత ప్రచారం చేసిన శిరీష అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి: అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నం రెడ్డి అదీప్ రాజ్ సతీమణి శిరీష భర్త గెలుపు కోసం ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం జీవీఎంసీ 96వ వార్డు ఎల్ఐసి కాలనీ, చాకలి వీధి, బ్రహ్మం గారి వీధి, శాలిపేట, సాయి నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించిన శిరీష గడప, గడపకు వెళ్ళి ప్రజలను కలిసి వచ్చే ఎన్నికల్లో అదీప్ రాజ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 96వ వార్డు అధ్యక్షులు దాడి ఉమ మహేష్, వైసిపి నాయకులు నరసింహ మూర్తి, శర్గడం వేణు,శంకర్,రాము,నూక రాజు,నూక రత్నం తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో మెరిసిన తాటిపూడి లిఖిత శ్రీ

విశాలాంధ్ర -పెందుర్తి: సోమవారం విడుదలైన 2024 పదవ తరగతి ఫలితాల్లో పెందుర్తి, చిన్నముషిడివాడకు చెందిన తాటిపూడి లిఖిత శ్రీ సత్తాచాటారు. శశి విద్యాసంస్థ, సంగివలస బ్రాంచ్ లో చదువుతున్న లిఖిత శ్రీ, యాజమాన్యం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మెరుగైన విద్యా బోధన వలన తనకు 584 మార్కులు వచ్చాయని తెలిపారు. తాను ఇంటర్ బైపీసీ తీసుకుంటానని భవిష్యత్తులో డాక్టర్ విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. పదవ తరగతిలో విశేష ప్రతిభ కనబరిచిన లిఖిత శ్రీ ని శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ,అకడమిక్ డైరెక్టర్ మేక క్రాంతి సుధ, స్కూల్ ఇన్చార్జ్ స్వామి, రమణ తదితరులు అభినందించారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన గట్టెం శ్రీలేఖ 591 మార్కులు, కక్కల షర్మిల 552 మార్కులు, గుద్దాటి సిరి మేఘన 549 మార్కులు, గట్టెం లోకేష్ 549 మార్కులు సాధించారు. వీరందరినీ గెడ్డం బుజ్జి ఘనంగా సన్మానించారు.